MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 305 | మంగళవారం 2 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-













# 50 కిలోమీటర్లకు ఒక పోర్టు

- ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం
- లాజిస్టిక్స్, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలను త్వరలో ఏర్పాటు
- ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ఆవిష్కరణ
- విశాఖ, అమరావతి, తిరుపతి నుంచి ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తాం
- విశాఖలో నిర్వహించిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నంలోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర %-% 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా - మిగతా3లో



## నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పండి!

- విద్యార్థులను కోరిన విద్యా శాఖ మంత్రి లోకేశ్
- ఫ్యాకల్టీ పెంచాలని కోరిన విద్యార్థులు
- రూ. 12 కోట్లతో నిర్మించిన డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించిన మంత్రి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కమలాపురం**

నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యార్థులను కోరారు. అందుకు ప్రతిస్పందనగా ఫ్యాకల్టీ పెంచాలని మంత్రిని విద్యార్థులు - మిగతా3లో

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ.. హెల్త్ సిటీ

- అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చురల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, - మిగతా3లో



## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

- ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది
- ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోంది



## రెండు కత్తుల సావాసం!

- భారత్, చైనాలను దగ్గర చేస్తున్న అమెరికా వ్యవహారశైలి
- ఆర్థిక వ్యవస్థల పటిష్ఠతకు దోహదపడే అవకాశం
- జనాభా పరంగా అతి పెద్ద దేశాల కలయిక సానుకూలమే

# కష్టాలు వింటూ.. భరోసానిస్తూ..



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి వైఎస్సార్ జిల్లా**

పులివెందులలోని భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. రెండో రోజు కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసానిస్తూ ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు.

**ఆపన్నులకు అండగా..** వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు వైఎస్ జగన్ వద్ద వారి సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలను ఆలకించిన ఆయన వారికి అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు.



## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బదిపెట్టింది ఎవరు?

- ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించాం

# ఆడుదాం ఆంధ్రలో 40 కోట్లు లూటీ




**తిరుపతి :**మాజీ మంత్రి రోజా( అరెస్టు తప్పదా? వారం రోజుల్లో ఆమె అరెస్టు ఉంటుందా? కూటమి నేతలు చెబుతున్న మాటల్లో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. శాప్ చైర్మన్ గా ఉన్న రవి నాయుడు అనే నేత రోజా అరెస్టు ఉంటుందని ప్రకటన చేశారు. వారం రోజుల్లో ఆమె అరెస్టు తప్పదని ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. వైసిపి హయాంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టింది. అన్ని జిల్లాల నుంచి వివరాలు సేకరించింది. అయితే పోటీల నిర్వహణ, క్రీడాకారుల నజరానాలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలింది. దీనికి బాధ్యులను చేస్తూ మాజీమంత్రి ఆర్కే రోజాతో పాటు అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నంలో ఉంది కూటమి. తప్పకుండా మాజీ మంత్రి రోజా అరెస్టు ఉంటుందని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయినట్లు తెలుస్తోంది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విచారణ పూర్తయింది. 40 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ ఎంక్వైరీలో తేలినట్లు సమాచారం.అయితే మహిళా నేతగా ఉన్న రోజా అరెస్టు విషయంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే వైసిపి హయాంలో చాలా దూకుడుగా ఉండేవారు రోజా. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. ఈ క్రమంలోనే ఆమెపై ఒక రకమైన నెగిటివ్ ప్రభావం కూడా ఉంది. ఆమె తీరుపై ప్రజల్లోనే భిన్నాభిప్రాయం ఉంది. అందుకే ఆమె అరెస్టు విషయంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని.. ప్రజల్లో నెగిటివ్ అనేది ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే రోజా అరెస్టు జరిగితే వైసిపి దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో ప్రతి జిల్లాలో జరిగిన అవినీతిని పక్కా ఆధారాలతో బయట పెట్టేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి తన విషయంలో అరెస్టు ఉండదని రోజా భావించారు. మహిళా నేతగా తనవరకు వస్తే కూటమి ప్రభుత్వంపై నెగిటివ్ వస్తుందని అంచనా వేసుకున్నారు. కానీ ఆడుదాం ఆంధ్రాలో రోజా అవినీతిని కళ్లకు కట్టినట్లు ఆధారాలతో చూపించి.. అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే విజిలెన్స్ నివేదికను ఆధారంగా చేసుకుని ఏసీబీ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా? లేకుంటే సిఐడి ద్వారా అరెస్టుకు చర్యలు తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. రోజాను అరెస్టు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆమె మాజీ మంత్రి కాబట్టి. అయితే రోజా విషయంలో కొద్ది రోజులపాటు ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు



**అమరావతి:** ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఒఖిఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్యాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్యాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

# 7న గ్రహణం... ఆలయాల మూసివేత



**తిరుమల :** ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపధ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం ముసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు పుణ్యాహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం ముసి వేయనున్న నేపధ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్దం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

## నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పండి!

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బిఎ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... భావిభారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైనది, కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారుచేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సబిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ.. హెల్త్ సిటీ

-మొదటిపేజీ తరువాయి

స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కష్ణా నదిలోని ద్వీపాలను అభివద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 50 కిలోమీటర్లకు ఒక పోర్టు

-మొదటిపేజీ తరువాయి

అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ, సెన్సార్స్‌ను వాడుకుంటున్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నా. గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాలి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీలో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు. భవిష్యత్తులో లాజిస్టిక్స్ రంగానికే అవకాశాలు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు లాజిస్టిక్స్ అనేది అత్యంత ప్రధానమైన అంశం. రోడ్డు, రైలు, జల వాయు మార్గాలు, అంతర్గత జల రవాణాలను అనుసంధానించాల్సి ఉంది. లాజిస్టిక్స్ పార్కులు, డ్రై పోర్టులు కూడా రావాల్సి ఉంది. క్వాంటం వ్యాలీని అమరావతిలో నిర్మిస్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం. పోర్టు ఆపరేషన్లు, వ్యవసాయం, వైద్యారోగ్యం ఇలా వేర్వేరు అంశాల కోసం డ్రోన్లను వినియోగించేలా కార్యాచరణ చేపట్టాం. గంగా%-% కావేరి నదులను అనుసంధానిస్తే నీటి భద్రత సాధిస్తాం. ఏపీలో 1500 కిలోమీటర్లకు పైగా అంతర్గత జల రవాణా మార్గాలు కూడా ఉన్నాయి. కాకినాడ%-% చెన్నై మధ్య ఉన్న బకింగ్ హామ్ కెనాల్ రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తాం. సముద్ర రవాణా పరంగా ఏపీ రెండో స్థానంలో ఉంది... వీటికి అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. తెలంగాణా కూడా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలనుకుంటోందని సీఎం గుర్తు చేశారు.

## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బదిపెట్టింది ఎవరు?

అమరావతి

రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. "మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలి" అని అచ్చెన్నాయుడు అన్నారు.

# సంక్షేమ అభివృద్ధికి సంబంధించి సక్సెస్ స్టోరీలు చేయాలి

- జిల్లాలో ఎక్కడ కూడా బీడు భూములు ఉండకూడదు
- ప్రభుత్వ సంక్షేమ పథకాల పై గ్రామీణ ప్రాంతాల్లో ని ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.





**అంకుశం న్యూస్ అనంతపురము,సెప్టెంబరు 02 :** స్వయం సహాయక సభ్యులు మరియు రైతు సంఘా సభ్యుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ప్రోజెక్టు మేనేజర్ వి.లక్ష్మ నాయక్, పి డి డిఆర్డీఏ. శైలజ,జిల్లా వ్యవసాయ వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ,పశుసంవర్ధక శాఖ జెడి,ఉద్యాన శాఖల అధికారుల తో కలసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కన్వర్జెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులైన మహిళలు మరియు రైతు సంఘా సభ్యులైన రైతుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల కు సంబంధించిన అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అములు పరిచే సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండి, పట్టణ ప్రాంతాల్లో నే కాకుండా మారు మూల గ్రామాలకు వెళ్లి ప్రభుత్వము అములు పరుస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించినపుడే జిల్లా యంత్రాగం పై ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. ఎక్కడ కూడా బీడు భూమి ఉండ కూడదని అందులో ఎదో ఒక రకమైన పంట ఉండేలా సంబంధత అధికారు లు చర్యలు తీసుకోవాలని సూచించారు. బీడు భూమి లో ఉద్యాన పంటలు పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ వంటివి ఉండాలే తప్ప బీడు భూమి వుండకుదన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న పథకాల పై మండలాల వారీగా,వివిధ రకాల ఉద్యాన పంటలు,డ్రిఫ్, పరిశ్రమల వంటి అంశాలపై విజయగాధలు తయారు చేసి మీడియా ద్వారా ప్రజలలోకి వెళ్ళితే దాని ద్వారా మిగిలి వారు కూడా పథకాలు ఉపయోగించుకుంటారని తెలిపారు. జిల్లా అధికారులు కేర్ స్టడీ చేయాలని తెలిపారు. రైతులు ఏయే పంటలు వేశారు, పంటలు వేయని భూములో ఉద్యాన పంటలు, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు చేసుకునేలా డీఆర్డీఏ, పశుసంవర్ధక శాఖ, సమన్వయం చేసుకొని, ప్రతి కుటుంబానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోజెక్టు మేనేజర్ మాట్లాడుతూ వ్యవసాయం, ఉద్యాన,పశుసంవర్ధక,డి ఆర్ డి ఏ శాఖలు కొత్తగా ఎంపిక చేయబడిన గ్రామాలకు వార్షిక కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లాలో 577 గ్రామ పంచాయతీలను కలుపుకొని 210 NMNF క్లస్టర్లను ఏర్పాటు చేశారు మరియు రైతు సేవా కేంద్రాలను (RSK) క్లస్టర్ ప్రధాన పరిగణనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. . ఈ సమావేశంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పౌరుషానికి ప్రతీక నందమూరి హరికృష్ణ..ఎమ్మెల్యే దగ్గుపాటి


- పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, వెంకటశివుడు యాదవ్, మంతెన సత్యనారాయణ, నాని, బీవీ





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 2:** రాజకీయాల్లో, నిజ జీవితంలో పౌరుషంగా, విలువలతో బ్రతికిన నాయకుడు నందమూరి హరికృష్ణ అని.. సినిమాలు, రాజకీయాల్లో సంచలనానికి కేంద్ర బిందువు పవన్ కళ్యాణ్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని ఆర్. అండ్.బి అతిథి గృహంలో మాజీ మంత్రి, సినీ నటుడు నందమూరి హరికృష్ణ జయంతి, ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు పాల్గొన్నారు. ముందుగా హరికృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. జోహార్ హరికృష్ణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమారుడిగా మాత్రమే కాకుండా చైతన్య రథం సారథిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సినీ నటుడిగా, నిర్మాతగా విభిన్న రంగాల్లో రాణించారన్నారు. హరికృష్ణ పేరు చెబితే పౌరుషం, కోపం గుర్తుకొస్తాయన్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు విలువలతోనూ, ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గని నైజంతో ఉన్నారన్నారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిరంజీవి తమ్ముడిగా సినిమాల్లోకి వచ్చినా.. నెంబర్ వన్ స్థానానికి ఎదిగారన్నారు. రాజకీయాల్లో కూడా రాష్ట్ర భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్యంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి, దాడి మల్లికార్జున, ముస్తాక్, ఈడిగ నాగభూషణం, నాగార్జున, నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 2:** ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ మతి హరిత జ్ఞాపకార్థం రెండవ వర్ధంతి సందర్భంగా ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం అనాధ ఆశ్రమం లో మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో జి. యశ్వంత్ ప్రసాద్ రెడ్డి, మరియూ ప్రసాద్ రెడ్డి, కుమారుడు జి. సన్విత్ రెడ్డి, శ్రీ మతి మౌనిక, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరిత కు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 2:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని కొత్తపేట నందు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కళాజ్యోతి సర్కిల్ దగ్గర ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ తో కలిసి పేషెంట్లకు బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు బీ.సీ మల్లన్న , జుటూరు వెంకీ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అధితిగా చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. మధ్యాహ్నం కొత్తపేట నందు షిరిడి సాయి దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా ఆయన ఉన్నత పదవులు సాధించాలని, వారి సేవలు రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా కూడా చేయాలని తెలియజేశారు.

## పేదల పక్షాన నిలిచిన మహోన్నత నేత వైఎస్ఆర్

- నల్లేరు విశ్వనాధరెడ్డి



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 02( అంకుశం పత్రిక):** బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధరెడ్డి ఆధ్వర్యంలో మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలు పోరుమామిళ్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వనాధరెడ్డి తన కార్యాలయంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా ప్రధాన రహదారిలోని వైఎస్ఆర్ సర్కిల్ చేరుకొని అక్కడ వున్న వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ అమర్ రహే, జోహార్ వైఎస్ఆర్, జైజై వైఎస్ఆర్ అనే నినాదాలతో సినిమా థియేటర్, క్లబ్, ప్రధాన రహదారి ప్రాంతాలు దద్దరిల్లిపోయాయి. నియోజక వర్గం నలుమూలల నుంచి ఉప్పెనలా తరలివచ్చిన వైసిపి కార్యకర్తలు, ప్రజలు అభిమానులతో పోరుమామిళ్ల పట్టణంలోని పలు ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. అనంతరం వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్బంగా విశ్వనాధరెడ్డి మాట్లాడుతూ... కోట్ల మంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నేత, పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేదవాడి పక్షాన నిలిచి వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. అత్యవసర సేవలైన 108, 104, రైతుల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి విప్లవాత్మక పథకాలతో సామాన్యుడికి అండగా నిలిచారు అన్నారు. వైయస్సార్ కలలు సిద్ధాంతాలు మాకు శాశ్వత ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సౌమ్యనాథ స్వామి వారి ఆలయంలో ఘనంగా పవిత్ర ప్రతిష్ట

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 2:** అన్నమయ్య జిల్లా నందలూరులోని శ్రీసౌమ్యనాథ స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా మంగళవారం ఘనంగా పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఉదయం 06 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం. వరకు బాలబోగము, పవిత్ర హెూమం, బలిహరణ, శాత్తుమొర, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం పవిత్ర హెూమం, నివేదన, శాత్తుమొర, గోష్టి జరుగనుంది. రెండోవ రోజు సెప్టెంబర్ 03వ తేదీ బుధవారం పవిత్ర సమర్పణ, పవిత్ర హెూమం, శాత్తుమొర, నివేదన జరుగనుంది. సెప్టెంబర్ 04వ తేదీ మూడోవ రోజు గురువారం మహా పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, కుంభప్రోక్షణ, మహా నివేదన, పవిత్ర వితరణ తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయికృష్ణ, పలువురు అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి కెనాల్ రోడ్డులో వైయస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

- రాజన్నా...నిన్ను మరువలేము
- అనపర్తి లో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 02:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకుని వచ్చి పేదల గుండెల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న దివంగత మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరంతరం శ్రమించారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అనపర్తి కెనాల్ రోడ్డు లో వైయస్ఆర్ విగ్రహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు పిల్లి,ఇన్చార్జ్ సూర్య ప్రకాష్ ల ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు







**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 02:** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల వైయస్ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి మహానేతను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

## తెలుగుదేశం కార్యాలయం లో నాగూర్ హుసేన్ జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 2:** ధర్మవరం పట్టణంలో ని, ఎర్రగుంట తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెలుగుదేశం దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగూర్ హుస్సేన్ గారికి జన్మదిన వేడుకలు నిర్వహించి కేకు కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, బీమనేని పార్థసారధి, నాయుడు, ఫణి కుమార్, అంబటి సనత్,కొత్త పేట టీడీపీ నాయకులు సందా రాఘవ,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవం సందర్బంగా మొక్కలను నాటిన ఎమ్మెల్యే నల్లమిల్లి,రావాడనాగు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 02:** బిక్కవోలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ ప్రాంగణం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావాడ నాగు,జనసేన,కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్ డి ఏ నాయకులు,జనసేన నాయకులు, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు !



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 2:** మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్బంగా పట్టణం లోని పి ఆర్ టి సర్కిల్ లో గల వై ఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ధర్మవరం వై ఎస్ ఆర్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వర్గీయులు గుర్రం శ్రీ నివాసరెడ్డి చందమూరి నారాయణ రెడ్డి, దేవర కొండ రమేష్ ,మాసపల్లి సాయి కుమార్, సి. భాస్కర్ రెడ్డి,చిగిచెర్ల ప్రభాకర రెడ్డి, చెలిమి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో వైయస్సార్ బతికే ఉన్నారు

**- వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలతో ఘన నివాళి**

**- హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి సురేష్ సుధాకర్ బాబు ఇతర నేతలు**





**అంకుశం ప్రతినిధి తాడేపల్లి: సెప్టెంబర్ 2:** ఏపీ ప్రజల గుండెల్లో తెలుగువారి ప్రజల గుండెల్లో నేటికీ వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికే ఉన్నారని ఆయన పథకాలు ఆయన చేసిన సంక్షేమం ఎప్పటికీ గుర్తుంటుందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహానేత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పార్టీ సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్సీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పేద మహిళలకు బట్టల పంపిణీ, రక్తదాన శిబిరం, వికలాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి ఇతర నాయకులు మాట్లాడుతూ, "వైఎస్సార్ సేవా భావన ప్రతి ఒక్కరి హృదయంలో నిత్యం నిలిచిపోయింది. ఆయన చూపిన మార్గంలో పేదలకు సేవ చేయడం బాధ్యత అన్నారు. "వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం గర్వకారణం" అన్నారు.పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగే విధంగా ప్రజా సేవలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. "వైఎస్సార్ బ్రతికే ఉన్నారు - ప్రజల గుండెల్లో, సేవల రూపంలో" అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నడుస్తూ ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ**



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 2:** శ్రీసత్య సాయి జిల్లా లేపాక్షి మండల కేంద్రంలో ఏపీ టూరిజం నందు సిపిఐ పార్టీ నిర్వహించిన ప్రెస్ మీట్ నందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ మాట్లాడుతూలిరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ రంగాలకు చరమ గీతం పాడి ప్రైవేట్ రంగాలకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు.
ఈ సందర్భంగా లేపాక్షి గ్రామంలో నిర్వహించిన రాయలసీమ విశాలాంధ్ర విలేకరుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు.లిదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయానికి అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిపాలన సాగిస్తూ ప్రధానంగా ప్రైవేట్ రంగాలకు పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. విద్యా ,వైద్య ,పారిశ్రామిక రంగాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు కొన్ని ప్రైవేటు పరము కాగా అదే బాటలో ప్రభుత్వ యూనివర్సిటీలో సిబ్బందిని కుదించడం ఆఖరికి వైస్ ఛాన్సర్లను కూడా నియమించకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పడానికి సన్నద్ధమవుతున్నారన్నారు.

**"విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు"**

విశాఖ ఉక్కు తెలుగు ప్రజల ఆత్మ గౌరవంగా పిలువబడే పరిశ్రమను కూడా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు అనేక పోరాటాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమ వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తుందిన్నారు. అలాంటి పరిశ్రమను ప్రైవేట్ పరం చేయడానికి 3000 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం జరిగిందని ఇక పర్మినెంట్ కార్మికులను కూడా తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం చేయడంతో పాటు అనకాపల్లి వద్ద ప్రైవేట్ స్టీల్ పరిశ్రమకు భూ సేకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు తీసుకోవడానికి ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారులిరాష్ట్రంలో ఎంత అభివృద్ధి చేసినప్పటికీ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేట్ పరమైతే చరిత్ర హీనుడిగా నిలిచిపోతారని నారా చంద్రబాబు నాయుడు పై విమర్శించారులి విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడడానికి ఈ నెల 4న విశాఖ పట్టణంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కార్మిక సంఘాలతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పోరాటాలకు సన్నద్ధమవుతామన్నారు

రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఆచరణలో ఏమాత్రం లేవని ఆఖరికి రైతులకు ఎరువులు కూడా సకాలంలో ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై మరియు పూలదనంపై అసెంబ్లీలో తీర్మానం చేశాడని అలాంటిది ఆంధ్రప్రదేశ్లో కూడా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రామకృష్ణ కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కాటమయ్య, సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, లేపాక్షి మండల సీనియర్ నాయకుడు శివప్ప, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు, హిందూపురం సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి దాదాపీర్, ఏఐటియుసి జిల్లా కోశాధికారి డి.బాబు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు సిఐ. రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సమీవుల్లా, నౌషాద్ కోశాధికారి అన్సర్, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు జిలాన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు చలపతి, చాంద్ భాషా, శ్రీనివాసులు, ముత్యాలప్ప, లింగప్ప, సురేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 2:** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 05 నుండి 07వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. పవిత్రోత్సవాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 6 నుండి 8.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులోభాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. ఈ కారణంగా ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజలసేవను టిటిడి రద్దు చేసింది.

**సెప్టెంబరు 04న అంకురార్పణ :**

పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 04న గురువారం సాయంత్రం 5.30 - 7.30 గంటల వరకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలిసితెలియక ఇటువంటి దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు.

ఇందులోభాగంగా సెప్టెంబరు 05న పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 06న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 07న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750/- చెల్లించి గృహస్తులు పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు.

**ఆర్జితసేవలు రద్దు :**

సెప్టెంబరు 04న అంకురార్పణం సందర్భంగా కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. సెప్టెంబరు 05న శుక్రవారం తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 06న శనివారం అభిషేకానంతర దర్శనం, ఉదయం బ్రేక్ దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 07న ఆదివారం ఉదయం బ్రేక్ దర్శనం, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేశ్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆదేశాలతో కవిత సస్పెన్షన్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. గత కొంతకాలంగా పార్టీ లైన్ దాటి ఆమె వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతోందనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.
కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలోఉన్నందున బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించిందని, తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని ప్రధాన కార్యదర్శి టీ రవీందర్‌రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ మెంబర్ సోమ భరత్‌కుమార్ పేరిట లేఖ విడుదలైంది.
బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల నుంచి కవితకు పార్టీకి మధ్య గ్యాప్ మొదలైంది. కేసీఆర్ ప్రసంగంపై ఆమె బహిరంగ లేఖ విడుదల చేయడం కలకలం రేపింది. అటుపై సోదరుడు.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైనా ఆమె అసంతృప్తి వ్యాఖ్యలు చేశారు. ఇక.. లిల్లీపుట్ అంటూ మాజీమంత్రి జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా.. హరీశ్‌రావు, సంతోష్‌రావులను ఉద్దేశించి తీవ్ర ఆరోపణలే చేశారామె.

వేటుపై కవిత రియాక్షన్.. సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ సస్పెన్షన్ విధించడంతో ఎమ్మెల్సీ కవితపై భవిష్యత్ కార్యచరణపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఉత్కంఠకు తెరదించుతూ రేపు (బుధవారం) మధ్యాహ్నం 12గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యచరణను ప్రకటించనున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ నుంచి కవితను స్సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కవిత పార్టీకి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని హైలెట్ చేస్తూ బీఆర్ఎస్ నోట్‌ను విడుదల చేసింది. ఆ నోట్‌లో కవితపై వేటు గల కారణాల్ని ప్రస్తావించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేసే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. తనని సస్పెండ్ చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కవిత ఈ కీలక నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం. ఇదే అంశంపై కవిత స్వయంగా మీడియా ఎదుట వెల్లడించే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా అంశంపై అధికారిక

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 2 :**డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని జనం గుండెల్లో వైయస్సార్ పేరు చిరస్థాయిగా ఉంటుందని మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ అన్నారు అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈరోజు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో దివంగత మహానేత డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా శ్రీ శాలి దాదా గాంధీ రాష్ట్ర అధ్యక్షులు మైనారిటీ విభాగం ఏఐసీసీ మెంబర్ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొనడం జరిగింది మరియు డీఆర్ వై ఎస్ ఆర్ ఆశయసాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు అందరూ కలిసి కృషి చేస్తాం అని అదేవిధంగా డిఆర్ వైస్ ఆర్ కల రాహుల్ గాంధీ గారికి భారత ప్రధాని గా చేయడం అలాగే వై ఎస్ ఆర్ గారి మరణం తర్వాత ఆగిపోయిన పేదల బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన కార్యక్రమాలన్నీ పూర్తి చేస్తామని శ్రీ మతి వై ఎస్ షర్మిల రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రమాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు జోన్స్లీ రాష్ట క్రిస్టియన్ మైనారిటీ ఉపాధ్యక్షుడు శర్మస్వలి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఓబులేసు న్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు గణేష్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇంతియాజ్ నగర మైనారిటీ అధ్యక్షులు

## మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**మారెమ్మ, సేవాలాల్ మహారాజ్ లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**



**అంకుశం న్యూస్ కళ్యదుర్గం సెప్టెంబర్ 2 :**అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం పీటీఆర్ పల్లి ఎగువతాండా గ్రామస్థులు, టీడీపీ నాయకుడు వెంకటేష్ నాయక్ ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ నాయకులు.. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం ఊరేగింపుగా మారెమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి, పక్కనే ఉన్న సేవాలాల్ మహారాజ్ అలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. అక్కడే స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం వెంకటేష్ నాయక్ ఇంటికి వెళ్లి విందులో పాల్గొన్నారు..

## అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం ఆన్ లైన్ టికెట్లు 07 రోజుల పాటు రద్దు: టిటిడి

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 2:** అలిపిరిలోని శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం ప్రాంతంలో అడ్డుగాఉన్న చెట్లు తొలగింపు, నవనీకరణ తదితర కారణాల నేపథ్యంలో సెప్టెంబర్ 07వ తేదీ నుండి 13వ తేదీ వరకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం ఆన్ లైన్ టికెట్లను టిటిడి రద్దు చేసింది. సెప్టెంబర్ నెలలో 7 రోజులు మినహా మిగిలిన రోజులలో ఆన్ లైన్ లో విశేష హెూమం టికెట్లు అందుబాటులో ఉంటాయి.సెప్టెంబర్ నెలలో 7 రోజుల పాటు దివ్యానుగ్రహ విశేష హెూమం ఆన్ లైన్ టికెట్లు నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయానికి భక్తులు సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల ను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించిందని చెప్పారు. దేశ ఆర్థికవ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఢిల్లీలోని బశోభూమిలో నిర్వహించిన 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందని ప్రధాని చెప్పారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని, ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత లాంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని ప్రధాని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని అన్నారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నామని ప్రపంచదేశాలు చెప్పుకునే రోజు త్వరలోనే రానుందని చెప్పారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదని చెప్పారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## యుద్ధం ముగింపునకు ట్రంప్‌తో అంగీకారం: పుతిన్

**మాస్కో:** గత నెలలో అలాస్కాలో అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ జరిగిన భేటీలో ఉక్రెయి న్తో యుద్ధానికి ముగింపు పలికే విషయమై ఒక అంగీకారానికి వచ్చినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాది మిర్ పుతిన్ వెల్లడించారు. ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలతో ఉక్రెయిన్లో శాంతి నెలకొంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెడెన్ స్కీతో శాంతి చర్చలకు అంగీక దించారా అన్న ప్రశ్నకు మాత్రం ఆయన సమాధా సమివ్వలేదు. ఈ విషయమై మధ్యవర్తిత్వం వహిస్తున్న ట్రంప్ సోమవారం కల్లా. జెలెన సీతో శాంతి చర్చలకు అంగీకరించేదీ లేనిదీ స్పష్టత ఇవ్వాలంటూ పుతిన్‌కు గడువు ఇవ్వడం తెల్సిందే. చైనాలోని తియాంజిన్లో ఎస్సీవో శిఖరాగ్రానికి యాత్రను ఈ సందర్భంగా మ యుద్ధానికి పశ్చిమ దేశాలే కారణమని నిందించారు.

## డేంజర్ మార్క్ దాటేసిన యమునా.. ఢిల్లీకి వార్నింగ్ బెల్

యమునా నది ఉగ్రరూపంతో.. దేశ రాజధాని పరిధిలోని పలు ఇళ్లలోకి మంగళవారం ఉదయం నీరు చేరింది. నది ప్రవాహం డేంజర్ మార్క్ దాటేయడం, ఎగువ నుంచి వరద పోటెత్తుతుండడంతో కొనసాగుతుండడంతో ఢిల్లీకి ముంపు హెచ్చరికలు జారీ అయ్యాయి. మరోవైపు.. భారీ వర్షాలతో గురుగ్రామ్‌లోనూ జనజీవనం స్తంభించిపోగా, మరోసారి భారీ వర్షం కురవొచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో యమునా నదికి వరద నీరు పోటెత్తుతోంది. హర్యానా హాథ్నీకుండ్ బ్యారేజ్ నుంచి భారీగా వరద నీరు కిందకు విడుదల అవుతోంది. దీంతో.. రాజధాని